



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

తెలుగువారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు. స్వర్ణయుగానికి నాంది పలికేలా సంక్రాంతి నుంచి సంకల్పిద్దాం. అయిదేళ్ల రాతియుగానికి ముగింపు పలుకుదాం. వైసీపీ విధ్వంసపాలన జీవితాల్ని చీకటిమయం చేసింది. నేడు ఏ వర్గం సంతోషంగా పండుగ చేసుకునే పరిస్థితి లేదు. సంక్రాంతి నుంచి కొత్త క్రాంతి ప్రజల జీవితాల్లో రావాలి. బంగారు భవిష్యత్తు కోసం అడుగులు వేసేందుకు ఇదే సరైన సమయం. రాష్ట్రం కోసం మేం చేసే పోరాటంలో భాగస్వాములవ్వండి. చేయిచేయి కలిపి స్వర్ణయుగం వైపు పయనిద్దాం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



గుట్కా నానికి సరైన జవాబు చెబుతాం: దేవినేని 3

నందిగామ పోలీస్‌స్టేషన్ ఎదుట టీడీపీ ఆందోళన, ఉద్రిక్తత 5

ఇంత బతుకు బతికి... కేశినేని నానిపై బుద్దా వెంకన్న విసుర్లు 5


# సీజేఐ ముందుకు చంద్రబాబు క్వాష్ పిటిషన్

- స్కిల్ కేసులో ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ చంద్రబాబు వేసిన ఎస్ఎల్‌పీ పై తీర్పు చెప్పిన జస్టిస్ బోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం
- సెక్షన్ 17ఏ వర్తింపుపై ఇద్దరు న్యాయమూర్తుల మధ్య కుదరని ఏకాభిప్రాయం
- సీజేఐ పరిశీలనకు పంపించాలని ద్విసభ్య ధర్మాసనం తీర్పు
- సీజేఐ నిర్ణయం మేరకు విస్తృత ధర్మాసనం ముందుకు వెళ్లే అవకాశం

2

ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్‌పై నేడు విచారణ



3 కౌంట్‌డౌన్ కామెంట్రీ



అధికారంలోకి రాగానే జంబో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తానంటూ హామీ ఇచ్చిన జగన్ -ఐదేళ్ల కాలంలో ఆ ఊసే ఎత్తలేదు. ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తూనే.. మరోపక్క ఉన్న ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేస్తుండటంపై నిరుద్యోగ యువత భగ్గుమంటుంది.


అదిగదిగో డీఎస్సీ
ఇవిగివిగో జాబులంటు
పలికించీ పలికినావు
ఐదేళ్లుగ మహా సొల్లు!!

ఏమయ్యా జగమయ్యా
ఏమాయెను 'జంబో'-లు!
నీటిమీద రాతలె-కద
ఫ్యాను -'గాలి మాటలు'!!

విసిగిపోయె తెలుగుజాతి
తెగ్గొట్టగ కుత్తుకలు..
నిరుద్యోగ యువతంతా
నూరుతోంది కత్తులు!!

ఎక్స్‌పయిరీ డేటుకొచ్చె
'ఒక్క ఛాన్స్' బెగ్గరూ..
సర్దుకోక తప్పదులే
వై-యస్సుల సర్కారు!!

-మహాదేవ



# ఓటమి భయంతో వైసీపీ దొంగ ఓట్ల దందా

\- చంద్రబాబు

ఎన్నికల కమిషన్‌కు కేస్‌స్టడీగా మారిన చంద్రగిరి అవకతవకలు

దోపిడీదొంగలు కూడా చేయని విధంగా అక్రమాలు

ఓటరు జాబితా అక్రమాలపై నిరసనల్లో అస్వస్థతకు గురైన చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పులివర్తి నానికి పరామర్శ



2

## సుప్రీం తీర్పుకూ వైసీపీ నేతల వక్రభాష్యం

ఇది దిగజారుడు రాజకీయం..

మండిపడ్డ అచ్చెన్నాయుడు



2

## నువ్వు వైసీపీ కార్యకర్తవా?

ఏపీజీ సుధాకరరెడ్డిపై ఆనందబాబు మండిపాటు

- తనకు తాను సీజేఐలా భావిస్తున్నాడని వ్యాఖ్య
- సుప్రీం తీర్పుపై అబద్ధాలు ప్రచారం చేస్తున్న నీలిమీడియా
- ఈ తీర్పు పాక్షిక విజయంగా భావిస్తున్నాం
- చంద్రబాబుపై మోపినవి నిరాధార ఆరోపణలు
- అనవసరంగా కేసుల్లో ఇరికించారని ప్రజలకు అర్థమైంది

5

## గుంటూరు జిల్లా ప్రజలకూ జగన్మోసపురెడ్డి పంగనామం!

- రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధిచేస్తానని చెప్పి మూడుముక్కలాట
- శ్రీ గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగిస్తానన్న హామీ గాలికి

3



జగన్‌రెడ్డి హామీలు - నీటిమీద రాతలు - 15

# సంక్రాంతి వేడుకల్లో చంద్రబాబు





సంక్రాంతి పండుగ సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సొంత గ్రామమైన నారావారిపల్లెలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. గ్రామ దేవతలు గంగమ్మ, నాగాలమ్మలకు నారా, నందమూరి కుటుంబ సభ్యులు పూజలు చేశారు. తన తల్లిదండ్రుల సమాధి వద్ద చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాల వేసి చంద్రబాబు నివాళులు అర్పించారు. అనంతరం చంద్రగిరిలో పార్టీ నేత పులివర్తి నానిని పరామర్శించారు. చంద్రగిరిలో దొంగ ఓట్లపై పోరాటంలో భాగంగా చేపట్టిన నిరసనల్లో అస్వస్థతకు గురైన పులివర్తి నాని ఇంటికి వెళ్లి చంద్ర బాబు పరామర్శించారు. ఓటర్ జాబితాలో అక్రమాలపై మీడియాతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నారావారిపల్లె వచ్చిన చంద్రబాబును ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీనేతలు, పలు గ్రామాల ప్రజలు కలిశారు.



























# నువ్వు వైసీపీ కార్యకర్తవా?

## ఏఏజీ సుధాకరరెడ్డిపై ఆనందబాబు మండిపాటు

- తనకు తాను సీజేఐలా భావిస్తున్నాడని వ్యాఖ్య
- సుప్రీం తీర్పుపై అబద్ధాలు ప్రచారం చేస్తున్న నీలిమీడియా
- ఈ తీర్పు పాక్షిక విజయంగా భావిస్తున్నాం
- చంద్రబాబుపై మోపినవి నిరాధార ఆరోపణలు
- అనవసరంగా కేసుల్లో ఇరికించారని ప్రజలకు అర్థమైంది

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుపై సీఐడీ మోపినవి నిరాధార ఆరోపణలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆనంద్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబుపై కనీస సాక్ష్యాలు కూడా లేకుండా సీఐడీ కేసు పెట్టిదన్నారు. చంద్రబాబు, టీడీపీ నేతలపై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. అందులో భాగమే చంద్రబాబునాయుడుపై కేసు. వచ్చే రోజులు వైసీపీకి గడ్డుకాలమే అని వారు గుర్తించాలి. రాజకీయ ప్రేరేపిత కేసు కాబట్టి... మాకు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం ఉంది. టీడీపీ శ్రేణులు ధైర్యంగా ముందుకు వెళ్ళాలి. అడిషనల్ అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) సుధాకరరెడ్డి తనకు తాను చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా(సీజేఐ) అనుకుంటున్నారు. ఆయన ఆటలు ఎంతో కాలం సాగవు. వైసీపీ కార్యకర్తలా ఏఏజీ వ్యవహరించడం మానుకోవాలి. నీలి మీడియా చంద్రబాబు కేసు విషయంలో లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లుగా చూపిస్తోంది. అంతగా చిలువలు, వలువలు చేసి చూపించాల్సిన అవసరం లేదు. చంద్రబాబునాయుడికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఇదంతా ప్రజల్ని మభ్యపెట్టాలని, పక్కదారి పట్టించాలని చేసిన ప్రయత్నమే. పాక్షికంగా మా నాయకుడికి విజయం దక్కిందనడంలో సందేహం లేదు.



చంద్రబాబుపై అక్రమ కేసులు అడ్డగోలుగా బనాయించారు. 17ఏ వర్తిస్తుందని మేం కోర్టుకెళ్లాం. అక్కడ సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు సీజె వద్దకు కేసు వెళ్తోంది. సీజే తీసుకునే నిర్ణయం చూడాలి. ఆయన త్రిసభ్య ధర్మాసనం ఏర్పాటు చేస్తారా? లేక ఐదుగురితో ధర్మాసనం ఏర్పాటు చేస్తారా, రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేస్తారో, ఏం చేస్తారనేది తరువాత తేలుతుంది. ఇప్పటివరకైతే ఏమీ లేదు. అడ్డగోలుగా, అక్రమంగా బనాయించిన ఇతర కేసులపై కూడా మేం ముందస్తు బెయిల్‌కు వెళ్లి తెచ్చుకున్నాం. హైకోర్టు న్యాయమూర్తులు కూడా బెయిల్ ఇచ్చేటప్పుడు కొన్ని వ్యాఖ్యలు కూడా చేశారు.

వాటిని బట్టి చంద్రబాబును అనవసరంగా ఇరికించారని ప్రజలకు అర్థమైంది. లీగల్‌గా తీర్పు ప్రతులు వచ్చాక పార్టీ లీగల్ అడ్వయిజరీ కమిటీ వాటిని అధ్యయనం చేశాక మా అభిప్రాయం చెబుతాం. ఈ జడ్జిమెంట్ పై అప్పుడు పూర్తి స్థాయిలో స్పందిస్తామని ఆనంద్ బాబు తెలిపారు. తీర్పు ఆలస్యం కావచ్చు కానీ ఖచ్చితంగా న్యాయం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.




## విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్!

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం పేరకలపూడి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేసిన సిమెంటు బల్లలను వైసీపీ మూకలు సోమవారం రాత్రి ధ్వంసం చేశాయి. దీనిపై ఎక్స్ వేదికగా లోకేష్ స్పందించారు. అందుకే అనేది విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని పోస్టు పెట్టారు. బైబై విధ్వంసం, వై ఏపీ హేట్స్ జగన్, 2024 జగన్ నో మోర్ అనే హ్యాష్‌ట్యాగ్స్‌తో వైసీపీ మూకలు ధ్వంసం చేసిన సిమెంటు బల్లల ఫోటోలను షేర్ చేశారు.







## నందిగామ పోలీస్‌స్టేషన్ ఎదుట టీడీపీ ఆందోళన, ఉద్రిక్తత

నందిగామ: ఎన్టీఆర్ జిల్లా నందిగామ పోలీస్‌స్టేషన్ ఎదుట మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు నిరసనకు దిగారు. ఇటీవల వైకాపా నిర్వహించిన సభలో తంగిరాల సౌమ్యపై అనుచిత వీడియోలను ప్రదర్శించారు. దీనికి కారణమైన వైకాపా నేతలు కరీముల్లా, షేక్ యాకుబ్ అలీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెండు రోజుల క్రితం పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ టీడీపీ నేతలు పీఎస్ ఎదుట ఆందోళనకు దిగారు. సీఎం జగన్, ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితులను అరెస్ట్ చేయకపోతే ఆందోళన కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. దీంతో అక్కడ పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావుపై నందిగామ రూరల్ సీఐ నాగేంద్రకుమార్ దుర్భాషలాడారు. దీనిపై తంగిరాల సౌమ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



పోలీసులకు వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినా దాలు చేశారు. న్యాయం కోసం వస్తే ఎదురు దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## ఇంత బతుకు బతికి...
## కేశినేని నానీపై బుద్ధా వెంకన్న విసుర్లు



అమరావతి: టీడీపీకి గుడ్ బై చెప్పి వైసీపీకి దగ్గరైన విజయవాడ ఎంపీ కేశినేని నానిపై టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటివరకు చంద్రబాబు కాళ్లు... రేపటి నుంచి విజయసాయిరెడ్డి కాళ్లు అని ఒకప్పుడు నన్ను ఉద్దేశించి ట్వీట్ చేశావ్.. వైసీపీ మీద, విజయసాయిరెడ్డి మీద పోరాడేది నువ్వో, నేనో ప్రజలకు తెలుసు అని ఆ రోజు నేను ట్వీట్ చేశాను. ఎవరేంటి అనేది ఇప్పుడు ప్రజలకు అర్థమైంది.. అని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు. టీడీపీలో ఒక వెలుగు వెలిగిన నువ్వు ఇప్పుడెలాంటి వాళ్ల మధ్య ఉన్నావో చూసుకో... ఇంత బతుకు బతికి ఇంటి వెనుక చచ్చినట్టుంది నీ బతుకు అంటూ బుద్దా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విజయవాడ స్వరాజ్య మైదాన్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లను పరిశీలించేందుకు మంగళవారం వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు వచ్చారు. వారి వెంట కేశినేని నాని కూడా కనిపించారు. అందుకు సంబంధించిన ఫొటోలను కూడా ట్వీట్ చేసిన బుద్ధా వెంకన్నపై వ్యాఖ్యలు చేశారు.

## తీర్పు ఆలస్యమైనా న్యాయం జరుగుతుంది: పాతర్ల రమేష్



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు రావడం దురదృష్టకరమని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అంతిమ విజయం మాత్రం చంద్రబాబు దేనన్నారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన ఆరు అక్రమ కేసులు రాజకీయ కక్షతో పెట్టిన కేసులేనన్నారు. చంద్ర బాబుకు 17 ఏ వర్తిస్తుందని జస్టిస్ అనిరుద్ధ బోస్ ప్రకటించారన్నారు. చంద్ర బాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో తీర్పు ఆలస్యమైనా చివరకు తమకు న్యాయం జరుగుతుందన్నారు. ఏజీ, ఏఏజీ లు వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటూ వైసీపీ కార్యకర్తలా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. ఏజీ ఏఏజీలను ఆ పదవుల నుంచి తప్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందిగామలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యపై వైసీపీ గుండాలు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు ప్రదర్శించడం దుర్మార్గమన్నారు. వైసీపీ నాయకులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలన్నారు. న్యాయం కోసం టీడీపీ నాయకులు ధర్నా చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం పేరకలపూడిలో సిమెంట్ బల్లలను వైసీపీ గుండాలు ధ్వంసం చేయటాన్ని రమేష్ ఖండించారు. గ్రామంలోని సిమెంట్ బల్లలను ధ్వంసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పండుగ పూట కూడా అంగన్వాడీ కార్యకర్తలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని రమేష్ స్పష్టం చేశారు.

# రాష్ట్ర సమగ్రతకు యువత నడుం బిగించాలి!

[illegible]

# రేపటి గుడివాడ సభకు ప్రజలు భారీగా తరలిరావాలి : బుచ్చి రాంప్రసాద్

- చంద్రబాబుతోనే అన్ని వర్గాల అభివృద్ధి
- జగన్ పాలనలో కార్పొరేషన్లు నిర్వీర్యం

[illegible]




[illegible]

## గుడివాడ రా..కదలిరా..సభను జయప్రదం చేయండి

- రాష్ట్ర టీడీపీ కార్యదర్శి నవనీతం సాంబశివరావు



[illegible]


రైతు బాగుండాలంటే
బాబే రావాలి
TEAM YELLOW